
# గురుదక్షిణ



— శ్రీ ద్విభాష్యం

నమ్మకం బహు దొడ్డది, చెడ్డది కూడా. వైద్యునికి తను ఉపయోగించే మందుల్లో, భక్తునికి విభూతిలో, ఇల్లాలికి దేవునిపైన, మరొక నిగ్రహ మూర్తికి గ్రహాలపైన నమ్మకం ఉంటుంది. కానీ మమతాబంధాలపై ఉన్న నమ్మకాన్ని, మనోవీణపై మీటే మూగస్వరాలతో అన్వయిస్తే, మానవ తత్త్వం బైటపడుతుంది. అది మానవ సహజ బలహీనత కూడా కావచ్చు.

ఆ ఇంట్లో అందరి ఆందోళనా, ఆయన ఆరోగ్యం గురించే!

ఎక్కడో మదరాసులో ఉంటున్న ఆయన పెద్దబ్బాయి డాక్టర్ మధు, ప్రత్యేకం ఆయనకు వైద్యం చెయ్యడంకోసం, తన ఉద్యోగానికి కొన్నాళ్ళు సెలవు పెట్టుకొని వచ్చాడు. తనకు సహాయంగా ఉండడానికని తన స్నేహితుడు డాక్టర్ జయరామన్‌ని కూడా తనతో తీసుకువచ్చాడు!

ఆ ఊళ్ళోనే ఉంటూ హైస్కూల్లో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఆయన రెండో కొడుకు కృష్ణ మోహన్ కూడా నెల్లాళ్ళపాటు సెలవుపెట్టుకుని, అనుక్షణం తన తండ్రి మంచం పక్కనే ఉంటున్నాడు! ఆ ఊరి శివాలయానికి ప్రతిరోజూ ఉదయాన్నే వెళ్ళి అర్చన చేయించుకుని, ఆ విభూతి తెచ్చి తండ్రినొసట పెట్టిన తరవాతే అతను మరో పనిలోకి దిగుతాడు!

ఆయన భార్య సుశీలమ్మగారు సంసారంలో ఎన్నో విషయాలు చూచుకుంటూనే తెల్లవారకుండా స్నానం చేసి, దీపంపెట్టి, ఆ వేంకటేశ్వరుని పటం ముందు మౌనంగా రెండు నిమిషాలు ప్రార్థన చేసుకున్న తరవాత గాని, కాఫీల హడావిడికికూడా వెళ్ళదు!

ఆయన ఆప్తమిత్రుడు చలపతిరావుగారు తన మిత్రుని ఆరోగ్యం నానాటికీ తీసికట్టుగా ఉండడం గమనించి, తన వ్యాపకాలన్నీ మానుకుని, అనుక్షణం ఆయన మంచంపక్కనే ఉంటున్నారు. ఆయన ఆరోగ్యం అలా ఉండడానికి, ఒకే ఒక్క కారణం ఉందని తనకు తెలుసు! అయితే, తన అనుమానాన్ని ఆ ఇంట్లో

వాళ్ళు గౌరవించరని ఒక మూలం ధైర్యంచాలక సమయంకోసం నిరీక్షిస్తున్నారు.

సుశీలమ్మగారికి ధైర్యంచెప్పడంకోసమూ, ఆయన్ని ఒకసారి ( బహుశా, కడసారిగా? ) చూడడంకోసమూ, వచ్చే బంధువులకీ, స్నేహితులకీ భోజనాలూ, కాఫీ టిఫిన్లూ ఏర్పాటుచేయడంతోనే అలసిపోతున్నారు ఆ ఇంటి ఇద్దరు కోడళ్ళూను! ఆ విషయంలో వాళ్ళకి సహాయంగా ఉండడంకోసమని, ఆయన సవతితల్లి కూతురు, భర్తపోయిన వెంకాయమ్మగారు కూడా వచ్చారు, అప్పుడే ఓ అయిదు రోజులక్రితం!

ఇంతకీ, ఆయన మరెవరో కాదు. ఈ ఊరి మునిసిపల్ కౌన్సిల్ అధ్యక్షుడు — సుందరరావుగారు! రూపులోనేకాకుండా ప్రవర్తనలోకూడా అందంగా కనిపించే వ్యక్తి! గడిచిన అరవై ఆరేళ్లలోనూ ఒక్కసారి కూడా ఎవ్వరినీ బాధపెట్టని మనిషి! అందుకే ఆయన ఆరోగ్యం గురించి అందరు ఆందోళనపడుతున్నారు!

• • •

ఆ ఇంట్లో జరిగే అలజడులుగాని, మరేవిధమైన శబ్దాలుగాని వినిపించవు సుందరరావుగారికి.

ఆయన ఉన్న స్థితి, ఆయనకు ఒక్కరికే తెలుసు!

. . . మనవలు వచ్చి మంచం పక్క చేరినా, పలకరిద్దామనుకుంటూనే, పలకరించలేని స్థితి!

. . . ఎప్పుడో, ఎన్నాళ్ళక్రితమో కలుసుకున్న చుట్టాలు ఒకొక్కళ్ళే వచ్చి, తనని పలకరిస్తూంటే, వాళ్ళని గుర్తుపట్టడానికి ప్రయత్నిస్తూనే విఫలమవుతున్న ఆ స్థితి!

. . . తన కొడుకు, డాక్టర్ మధు తనకి పోసే విషంలాంటి మందుల్ని తోసిపారేద్దాం అనుకుంటూనే మింగేస్తున్న ఆ విషమస్థితి

. . . తనభార్య, సుశీలమ్మ, తన పక్కన కూర్చున్నప్పుడు ఆవిడ ముఖాన ఉన్న బొట్టు చూద్దామని ఎంత కష్టపడ్డా సమంగా చూడలేని ఆ దుస్థితి!

. . .అంతా శూన్యంగా కనుపించే తెలివిలేని ఆ స్థితి నుండి, తానెప్పుడు విముక్తి పొందడమో తెలియక బాధగా మూలుగుతున్నారు సుందరరావుగారు!


తను తాగిన ఏ మందు ప్రభావం వల్లనో, తన భార్య మొక్కిన ఏ వేల్పు కటాక్షంవల్లనో రోజులో ఎప్పుడైనా ఓ పదినిమిషాలు ఆయనకు బాగా తెలివి వచ్చినప్పుడు, సుందరరావుగారి మనసు అంబాలాలో ఉన్న తన కూతురిమీదికే పోతుంది!

తన ముప్ఫైయ్యోయేట, విజయదశమినాడు పుట్టిన ఆ పిల్ల, అపర సరస్వతేనని మురిసిపోయి, సత్యవాణి అని పేరుపెట్టుకున్నాడు.

పదిహేనేళ్ళు రాకుండానే, ఆమెను వీణా వాద్యంలో ప్రవీణురాలినిచేశాడు, తనే ఆమెకు గురువై!


తనకు వచ్చిన విద్య అంతా ఆమెకు నేర్పి, అందరి గురువుల్లాగే తనూ ఆమెను గురుదక్షిణ అడిగాడు, "నా కోరిక ఒక్కటే తల్లీ! ఇప్పుడు నా వయస్సు నలభై అయిదేళ్ళు. ఇంకో ఇరవయ్యేళ్ల తరవాత, ఏదో ఒకనాడు, మన తాతయ్య పోయినట్లే నేనూ ఈ ప్రపంచాన్ని విడిచి పోవలసివస్తుంది. ఆ నా ఆఖరి ఘడియల్లో, నా పక్కన నీవు ఉండి నా బాధ నేను మరిచిపోయేలా, నీ సంగీతంలోనే లీనమయ్యేలా వీణ వాయించాలి! [illegible]

# తొండమానాడు దేవాలయాలు



కోదండ రామేశ్వరాలయం

చోళరాజుల కాలంలో మరణించిన రాజుల అస్థికలమీదగానీ వారి జ్ఞాపకార్థంగానీ దేవాలయాలు నిర్మించే పద్ధతి అమలులో ఉండేది. ఇట్టి ఆలయాలను తమిళంలో "పళ్ళిపడై" అనేవారు. చిత్తూరు జిల్లాలోని తొండమానాడు మేల్పాడి గ్రామాలలోను తమిళ దేశంలోని రామనాథన్ కోయిల్ గ్రామంలోను ఇలాంటి ఆలయాలు నిర్మించబడ్డవని శాసనములవలన తెలుస్తూంది. కొన్ని ఆలయాలను జీర్ణోద్ధారణ చేసినపుడు గర్భగృహాల అడుగు భాగాలలో బయటపడ్డ అస్థికలు ఈ పద్ధతి అమలులో ఉండేదని చెప్పుటకు ప్రబల



పెరుమాళ్ దేవాలయం

నిదర్శనాలు. ఉద్దేశిక స్తూపాలు, పారిభోగిక స్తూపాలు మరియు శారీరిక స్తూపాలు 'అని బౌద్ధ స్తూపాలు మూడు రకాలకు చెందిఉన్నాయి. వీటిలో శారీరిక స్తూపాలు బుద్ధునియొక్కగానీ లేక ఆయన శిష్యులలో ముఖ్యులైనవారియొక్కగానీ అస్థికలమీద నిర్మింపబడ్డాయి. చోళులనుసరించిన పద్ధతికీ, బౌద్ధులనుసరించిన పద్ధతికి కొంతవరకు పోలికలున్నాయని చెప్పవచ్చును. చోళరాజులు కొంతకాలం తరువాత రాజుల అస్థికలమీద దేవాలయాలు నిర్మించే పద్ధతి మానివేశారు.

తొండమానాడు గ్రామం కాళహస్తికి సుమారు అయిదుమైళ్ళ దూరంలోనున్నది. పూర్వకాలంలో కాళహస్తి పరిసరప్రాంతాలు తొండమండలంలో భాగంగా ఉండేవి. తొండమండలాన్ని పాలిస్తున్న పల్లవుల నోడించి చోళులా ప్రాంతాన్ని వశపరుచుకొన్నారు. తొండమానాడు గ్రామం ప్రాంతాలలో ప్రాచీనమైన కోటగోడలున్నాయి. చోళ విజయాలయుని కుమారుడు మొదటి ఆదిత్యుడు ( క్రీ. శ. 871 — 907 ) తొండమానాడులో మరణించాడు. ఇతనికి కోదండ రాముడని కూడా పేరుండేదని తెలుస్తూంది. ఆదిత్యుని కుమారుడు మొదటి పరాంతకుడు తొండమానాడులో తండ్రి అస్థికలమీద ఒక శివాలయాన్ని నిర్మించి దానికి ఆదిత్యేశ్వరాలయమనీ, కోదండ రామేశ్వరాలయమనీ పేర్లు పెట్టాడు.

కోదండరామేశ్వరాలయం తొండమానాడు గ్రామంలో భాగమైన బొక్కిసంపాలెంలో ఉంది. తూర్పుముఖంగా ఉన్న ఈ ఆలయం చుట్టూ శిథిలావస్థలో ఉన్న ప్రాకారపు గోడలు, ముందువైపు గోపురం ఉన్నవి. ప్రధానాలయం ముందు నంది మంటపం, ధ్వజస్తంభం, బలిపీఠం ఉన్నాయి. ప్రధానాలయం గర్భగృహం అంతరాళంలో గోడల వెలుపలి వైపు దక్షిణామూర్తి, విష్ణు, బ్రహ్మ, గణపతుల విగ్రహాలుంచిన అయిదు గూళ్ళున్నవి. ఒక గూడు ఖాళీగా ఉన్నది. బహుశః దీనిలో దుర్గ విగ్రహం ఉండి ఉంటుంది. గర్భగృహం లోపల శివలింగం ఉన్నది, ప్రధానాలయం కుడివైపు శివలింగమున్న చిన్నగుడి, ఎడమవైపు అలాంటిదే మరి ఒకటి, దేవి ఆలయం ఉన్నాయి. ఆలయం ఆవరణంలో ఒక పెద్ద సూర్య విగ్రహము, భైరవ విగ్రహము కలవు.



ఆలయ సమీపంలోని
వాలు విగ్రహాలు

తొండమానాడు గ్రామంలో చోళుల కాలంలోనే నిర్మించబడ్డ మరి ఒక దేవాలయముంది. దీనిపేరు పెరుమాళ్ దేవాలయం. ఈ ఆలయం సమీపంలో కొన్ని "వీరకల్లు"లు మరియు దేవతా విగ్రహములు ఉన్నవి.

( ఫోటోలు ఆచార్య మాధేమండ రామారావుగారిచ్చినవి ) ★

**వేమూరు కామేశ్వరరావు**



లలాంత్రార్ధరాగంబు — ఫోటో — ఎస్ షా అలీ (హైదరాబాదు)

గురుదక్షిణ!'' ఆమె తల నిమురుతూ, తను కళ్లనీళ్లు పెట్టుకొన్నప్పుడు, తన కోరికలోని అర్థంగాని, తన మనసులోని ఆవేదనగాని అర్థంచేసుకోలేక, పిచ్చిగా తనవైపు చూసింది సత్యవాణి.

"... తాతయ్యలా మీరు పోవద్దు నాన్నారు. మీరిలా చెబుతూంటే నాకు భయంవేస్తూంది. మీ చావు నేను చూడలేను!'' అంటూ జాలిగా తనపై వాలిపోయింది! .. పిచ్చిపిల్ల! .. వెక్కివెక్కి ఏడ్చేసింది.

... ఆమెనుండి తనకు రావలసిన జవాబురాక, కొంచెం కలవరపడ్డాడు తను. అతి సున్నితమయిన తన హృదయంలో ఆమె మాటలు విపరీతార్థాల్ని స్ఫురింపచేశాయి. 'బహుశా తన మరణ సమయంలో సత్యవాణి తన పక్కన ఉండదేమో?'

ఆ మొదటి అనుమానమే నిజమయ్యే ఘడియ వచ్చిందేమోనని బాధపడుతున్నారు సుందరరావుగారు. తన కొడుకులచేత ఆమెకు ఉత్తరాలు రాయించారు, టెలిగ్రాములు ఇప్పించారు! అయినా సత్యవాణి రాలేదు. కనీసం ఉత్తరమైనా రాయలేదు. అవతల చైనా వాళ్లతోయుద్ధం! ఎయిర్ ఫోర్స్‌లో ఉన్న అల్లుడు ఎక్కడఉన్నాడో, ఎలాగున్నాడో? "ఆమెనుండి ఉత్తరం వచ్చిందా?'' అని రోజూ అడగడం, రాలేదని తెలిసి బాధపడడం!

తెలివి ఉన్న ఆ కొద్దినిమిషాలూ ఇలాటి ఆలోచనలతోటే గడిచిపోతాయి! అలా ఎంతసేపు ఆలోచిస్తారో, తిరిగి తెలివి తప్పిన స్థితికి ఎప్పుడు వెళతారో ఆయనకు కూడా తెలీదు!

• • • •

డాక్టరు మధు చేతిలో అపజయం పొందిన కేసులు అంతవరకూ ఏమీలేవు! తనపైకంటె కూడా డాక్టర్ జయరామన్ మీద ఎక్కువ నమ్మకం ఉంది మధుకి! అతని సలహాలు పాటిస్తూ తన తెలివి అంతా ఉపయోగిస్తూ, తన తండ్రికి మందులెన్ని ఎక్కించినా, అనుకుంటున్న మార్పు ఆయన ఆరోగ్యంలో కనుపించక తికమకపడుతున్నాడు డాక్టరు మధు! అయినా, తన వైద్యప్రభావం వల్లనే ఆయన ప్రాణం ఈ మాత్రమైనా నిలబడుతూందని అతని నమ్మకం!

• • •

ఏదో మత్తునిద్రలోనుండి మెలకువ వచ్చినట్లయింది సుందరరావుగారికి! మెల్లిగా కన్నులు తెరిచి చుట్టూ చూశారు, 'ఎందుకు నన్నీ నిద్రనుండి లేపారూ?' అంటున్నట్లు.

పెద్దకొడుకు మధు, డాక్టర్ జయరామన్‌తో ఏదో గొణుగుతున్నాడు కొంచెం సంతోషంగా! చేతిలో సిరెంజ్‌తో, ఆ వాలకం చూస్తే, తనేదో ఘనకార్యం చేశానని తన స్నేహితునితో అతను చెప్పుకుంటున్నట్లు తోచింది సుందరరావుగారికి. ఏమి ఘనకార్యమో, ఏమో, ఆయన జబ్బు అంతా పచ్చిపుండులా తయారయింది ఆ సిరెంజ్ ప్రభావంవల్ల.

నీరసంగా మూలిగారు సుందరరావుగారు. ఒకపక్కనుండి మరోపక్కకు మారుదామని ప్రయత్నించబోయి, విఫలులయ్యారు.

అంతలో, రెండోకొడుకు కృష్ణమోహన్, ఆయన దగ్గిరకి వెళ్లి, "శివాలయంలో పాలతో అభిషేకం చేయించాను! ప్రసాదం తీసుకోండి. మీ ఆరోగ్యానికి మరేం ఫర్వాలేదు!'' అంటూ ఆయన నోట్లో రెండు పాలచుక్కలు పోశాడు, మధు వద్దంటూన్నా వినకుండా! ఆయన నుదుట విభూతి పెట్టాడు! ఆయన ముఖంలోకి చూసి, తృప్తితో దూరంగా జరిగాడు.

వంటింట్లోంచి సుశీలమ్మగారు వచ్చి, ఆయన తెలివిలో ఉన్నారని తెలిసి, మంచంమీద కూర్చుంది. అయోమయంగా ఆమె కళ్లల్లోకి చూసిన ఆయనకు, "అమ్మాయినించి ఉత్తరం వచ్చింది!'' అంటూ జాలిగా చెప్పింది. ఆశగా ఆమె కళ్లల్లోకి చూస్తూ లేని ఓపిక తెచ్చుకుని సర్దుకుని పడుకున్నారు సుందరరావుగారు. ఆ ఉత్తరంలోని విషయాలు టూకీగా చెప్పేద్దామని, ఆమె ఏదో అనబోయింది. 'వద్దు! ఉత్తరం ఎలా రాసిందో అలా పూర్తిగా చదువు!' అన్నట్లు సంజ్ఞ చేశారు సుందరరావుగారు.

ఉత్తరం విప్పి, ఆయన చెవి దగ్గిరగా, తన ముఖం ఉంచి చదవడం మొదలెట్టింది సుశీలమ్మగారు.

"పూజ్యశ్రీ నాన్నగారికి, సత్యవాణి నమస్కరించి వ్రాయునది. మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించమని భగవంతుని అనుక్షణం ప్రార్థిస్తున్నాను. ఇక్కడ, చైనావాళ్లతో తీవ్రంగా యుద్ధం జరుగుతూంది. సమంగా మూడురోజుల క్రితం శత్రువులు మా ప్రదేశాన్ని చుట్టుముట్టారు. మా కళ్లముందు పేరచాట్లు దిగుతున్నాయి. తుపాకులు పేలుతున్నాయి. ఏక్షణం ఎలాగుంటుందో చెప్పడానికి వీల్లేకుండా ఉంది. నన్నూ, అబ్బాయినీ ఇక్కడనుండి పొమ్మని ఆయన అంటున్నా, ఆయనతోపాటే మేమూ అని అక్కడికి రాలేదు. ఈ హడావిడి చాలావరకు తగ్గింది. ఇంకా కొంచెం తగ్గాక, భగవంతుని దయవుంటే, వచ్చి, మీ పాదాలముందు వాలతాము! అమ్మకు, అన్నయ్యలకు నమస్కృతులు.

— మీ సత్యవాణి.''

సుశీలమ్మగారు ఉత్తరం చదువుతున్నప్పుడు, సుందరరావుగారితోపాటు, కృష్ణమోహన్ కూడా కళ్లమ్మట నీళ్లు పెట్టుకున్నాడు. వాళ్లకి ధైర్యంచెప్పి, డాక్టరు మధు, కృష్ణమోహన్‌ని బయటికి తీసుకు వెళ్లాడు.

జరిగేదంతా ఏదోలాగుంది సుందరరావుగారికి! చాలా ఆలసటగా ఉందని సంజ్ఞ చేశారు సుశీలమ్మగారికి. ఆయన నోట్లో వెంటనే కొంచెం హార్లిక్స్ పోశారావిడ! అది కూడా ఆముదంలాగే ఉంది ఆయనకు! అయినా తప్పక మింగేసి, ఆమె ఒళ్లో చెయ్యిపెట్టుకుని పడుకున్నారు.

అయిదు నిమిషాలు తిరగకుండానే చలపతిరావుగారు వచ్చారు. సుందరరావుగారి ఒంటిమీద చెయ్యివేసి, ఏదో ధైర్యపడి, సుశీలమ్మగారివైపు చూశారు. "పరవాలేదు! ఇంకేమీ పరవాలేదు! ఇన్నాళ్ళనించి నే పోరుతున్నా, కొడుకులిద్దరూ ఏమంటారోనని ఒప్పుకున్నారుగారు. ఎవరేమన్నా సరేనని, తెగించి నేనే వెళ్లాను ఆ సాయిబు దగ్గిరకి! అప్పుడే రెణ్ణెళ్ల క్రితమే ఈయన నావహించిందట ఈ దెయ్యం. ఆవేళ పొలం చూడ్డానికెళ్లి, మే మిద్దరం రాగానే, దార్లో కొంచెం జడుసుకున్నారనీ, దిష్టి తీసిపారెయ్యమని నే జెప్పలేదూ! సమంగా అదే నిజమయింది. ఆ సాయిబు కూడా అలాగే చెప్పాడు. మంత్రించి, ఈ తాడు ఇచ్చాడు. దయ్యం ఎగిరి పోయిందట! ఇంక మరేం భయంలేదు! ధైర్యంగా ఉండు!'' అంటూ

సుందరరావుగారి చేతికొక తాడు కట్టారు.

"ఏమిటో, అందరికీ తలో పిచ్చినూ!" అంటూ తనలో తనే నీరసంగా మూలుక్కున్నారు సుందరరావు గారు. బ్రతుకుమీద ఆయనకెలాగా ఆశలేదు. కాని పక్కనున్న సుశీలమ్మగారిని చూస్తే బ్రతకాలని పిస్తోంది. 'తను కనిపిస్తే మాత్రం? అది తనక్కిష్టమా ఏమన్నానా?' కనీసం తన కూతురు వచ్చేదాకానైనా తను బ్రతకాలి! ఆమె వీణపాట వింటూ తను కన్ను మూయాలి! అవతల అది ఎలాగుందో! పాపం శత్రువుల మధ్య తన ప్రాణాన్ని తను రక్షించుకుంటూంది! తన భర్తమీద దానికున్న భక్తి అలాంటిది! అలాగే ఉండాలి! ప్రతీ ఆడదీ అలాగే ఉండాలి! తను చచ్చిపోకుండా ఆమె రాకపోయినా ఫర్వాలేదు. వస్తే వాళ్లందరూ కలిసే రావాలి! . . . . . . . .' ఆలోచించిన కొద్దీ నీరసం ఎక్కువవుతూంది! మరి ఆలోచించకుండా మాత్రం ఎలా ఉండాలి? . . .! ఇంతకంటె తెలివి తప్పిన స్థితిలోనే సుఖంగా ఉంటేమో!

* * *

చావుతో తీవ్రంగా పోరాటం సలుపుతున్నారు సుందరరావుగారు. రోజులో కొద్దిక్షణాలు తప్ప, మిగతా అన్నివేళల్లోనూ ఆయన తెలివితప్పిన స్థితిలోనే ఉంటున్నారు. గంటలు అతి కష్టంగా గడుస్తున్నాయి!

చావునుండి ఆయన్ని రక్షించుకోడం కోసం, ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేస్తున్నారు!

ఖర్చు, శ్రమ లెక్కచేయకుండా మందులు ఉపయోగిస్తున్నాడు పెద్దకొడుకు డాక్టర్ మధు! తనూ, డాక్టర్ జయరామన్ కూడా రోజులో ఇంచుమించు ఓ పన్నెండు గంటలైనా ఆయన మంచంపక్కనే ఉండి, ఆయన ఆరోగ్యం లో మార్పులను గమనిస్తూ, జాగ్రత్త తీసుకుంటున్నారు! వాళ్లు ఇచ్చే ట్రీట్‌మెంటు చాలా సరియైనదని అతని నమ్మకం!

ఆ ఊరి శివాలయంలోని విభూతి ధరించినవారిని మృత్యువు ముట్టలేదని కృష్ణమోహన్ విశ్వాసం! అనుక్షణం తన తండ్రి నుదుట ఆ విభూతి ఉండేలా చూసుకుంటున్నాడు. తనను ఆ విషయంలో మధు కొంచెం తేలిగ్గా జమకట్టినా, లెక్కచెయ్యలేదు కృష్ణమోహన్! అతని నమ్మకం సరియైనదని అతడు వాదిస్తాడు.

పూజామందిరంలో ఆ వేంకటేశ్వరుని పటంముందు తను వెలిగించిన దీపం ఆరకుండా ఉన్నంతసేపూ, తన భర్తకే ఆపదా సంభవించదని సుశీలమ్మగారి అభిప్రాయం! రాత్రిసమయాల్లో కూడా రెండు మూడుసార్లు ఆ మందిరంలోకి వెళ్లి ఆ దీపం కొడిగట్టకుండా ఆరకుండా చూసుకుంటూంది!

సుందరరావుగారి పరిస్థితి ఇంకా అలాగే ఉండడం సహించలేక, ఆ ఊరుచుట్టుపక్కల ఉన్న భూత వైద్యులందర్నీ చూసేవారు చలపతిరావుగారు. సుందరరావుగార్ని ఆవహించిన ఆ దయ్యాల్ని వదిల్చేశారు. పీడలు పోగొట్టారు. మంత్రించిన విభూతి తెచ్చి ఆయనపై చల్లారు. ఆయన చేతికి రక్షరేకులు కట్టారు. సుందరరావుగారి ఆరోగ్యం నయమవడానికి తన ప్రయత్నం ఒక్కటే సరియైనదని ఆయన నమ్మకం!



బ్రైట్ ప్లాస్టిక్ సామగ్రి తేలికైనవి, అనువైనవి

బ్రైట్ ప్లాస్టిక్ సామగ్రి అందమైన ఆధునిక జీవనానికి సరిపోయేట్లు రూపొందింపబడ్డాయి. అవి ఎంత ప్రకాశవంతమైనవో అంత ప్రయోజనకరమైనవి, ఎంత ఆకర్షణీయమైనవో అంత విలువైనవి. మీ యింటి పనులు రమణీయమైన పరిసరములలో హాయిగా చేసుకునేందుకవి ఎంతో తోడ్పడతాయి. ఇంత చక్కని గృహోపకరణముల నెన్నుకొన్నందుకు అభినందనలు పొందుతారు కూడా. రోజంతా, ప్రతి రోజూ మీ నిత్య జీవితం సౌకర్యంగా, సంతోషంగా గడపాలంటే మీరు బ్రైట్ ప్లాస్టిక్ సామగ్రిపైన ఆధారపడవచ్చు. ఇంటికింపైన అనేక రంగుల్లో అనేకరకాల వస్తువులున్నాయి. అన్ని ప్రముఖ దుకాణములలో లభించును.

బ్రైట్ బ్రదర్స్ ప్రైవేట్ లిమిటెడ్,
156-ఎ. లార్లేవ్ రోడ్ బొంబాయి 34

బ్రైట్ సామగ్రి మీ సరియైన యెన్నిక



S.G. BR. TEL.

అయినా, సుందరరావుగారు మరో రెండు రోజు లలాగే ఉన్నారు!

ఆ మూడో రోజున సత్యవాణి వచ్చింది అంబాలా నించి! వస్తూనే ఆప్యాయంగా తండ్రి ఒంటిమీద చెయ్యివేసింది, "నాన్నారూ!" అంటూ పలకరించింది.

ఆమె స్పర్శ ఆయనకు తెలిసు. ఆమెగొంతు ఆయనకు వినిపించలేదు. వెక్కివెక్కి ఏడ్చింది. డాక్టర్ మధు ఆమె నక్కడనుండి దూరంగా తీసుకుపోయాడు. సుందరరావుగారిని పరీక్షించి, పరిస్థితి చాలా విషమించిందని తెలుసుకొని, కొంచెం అధైర్యపడ్డాడు. ఆతని




కంటినుండి కూడా ఒక చుక్కనీరు కారడం గ్రహించి, పూజామందిరంలోకి దారితీసింది సుశీలమ్మగారు, అప్పటి దీపం ఆరిపోయిందేమోనని భయపడుతూ!

శివాలయంనుండి తను తెచ్చిన విభూతి కోసం పరిగెత్తాడు కృష్ణమోహన్, ఆ ఈశ్వరుని మహత్తరమైన విభూతి తన తండ్రినొసట ఉంచుదామని ఆదుర్దాపడుతూ!

చటుక్కున ఏదో విషయం జ్ఞాపకం రావడంతోనే, సుశీలమ్మగారివైపు నడిచారు సుందరరావుగారు!

తన గురుదక్షిణ చెల్లించుకుందామని, వీణపై ఒక విషాదగీతం ఆరంభించింది సత్యవాణి!

డాక్టర్ మధు, ఒక కడసారి ప్రయత్నంగా ఆయనకొక ఇంజక్షన్ ఇచ్చాడు, డాక్టర్ జయరామన్ సహాయంతో!

పూజామందిరంలో దీపం సరిచేసి, సుందరరావుగారి సలహాపై, ఆ ఆరని దీపంకోసం మొక్కుకుంది సుశీలమ్మగారు. అంతలో ... మంచం దగ్గరికి వచ్చింది.

హడావిడిగా వచ్చి, తన తండ్రినొసట నాలుగు వేళ్లతోనూ విభూతి పెట్టాడు కృష్ణమోహన్! ఆ విభూతి ఆయన నోట్లోకూడా కొంచెం పెట్టాడు!

వీణపై విషాదగీతం మెల్లిగా వినబడుతోంది, అందరి నేత్రాలూ ఆయనపై కేంద్రీకరించబడి, ... ఆ నిశ్శబ్దతలో!

మెల్లిగా కన్నులు తెరిచారు సుందరరావుగారు!

మరికొంతసేపటికి ఆ విషాదగీతం ఆయన చెవుల్లో పడింది. నిద్రమత్తు బాగా వదిలినట్లుంది. ఆ వీణపాట బాగా అర్థం చేసుకొని, 'ఎవరూ? అమ్మాయి వచ్చిందా?' అని అడిగినట్లుగా, అటువైపు చూశారు.

అందరి కళ్లు ఒక్కసారిగా మెరిశాయి!

విషాదగీతం ఆపుచేసి, మంచం దగ్గరకు వెళ్లింది సత్యవాణి! తన వీణపాట ఆయనకు మెలకువ తెప్పించిందని ఆమె మురిసిపోయింది! వెనువెంటనే తండ్రి ఒడిలో ముఖందాచుకొని, ఆనందబాష్పాలు రాల్చింది. పొంగుతూ వచ్చేది దుఃఖమో ఆనందమో ఆమె తెలియలేదు!

ఆనందాతిశయంతో తన ఈశ్వరుణ్ణి కొనియాడుతున్నాడు కృష్ణమోహన్, తన తండ్రిలోని ఈ కొత్త మార్పుకు ఆయనే కారణమని!

"కంగ్రాట్యులేషన్స్ మధూ!" అన్నాడు డాక్టర్ జయరామన్ ఆనందాన్ని పట్టలేక.

"ఈ మెడిసిన్ మనం మొన్ననే ప్రయత్నించవలసింది. పోనీలే ఇప్పుడేనా మనకా బుద్ధిపుట్టి, ప్రమాదం తప్పింది" అన్నాడు డాక్టర్ మధు. తానిచ్చిన మందే, ఆయన ప్రాణం రక్షించిందని అతని విశ్వాసం!

'దేవుడితో చెలగాటాలు కూడదని చెబితే విన్నారూ? మొక్కుబడితోగాని దేవుడైనా పని చెయ్యడు. ఇలాటి సమయాల్లో మొక్కుకోవడమే మార్గం! ఇన్నాళ్లూ నా మాటల్ని తేలిగ్గా అర్థం చేసుకున్నా, ఇవాళ బాగా తెలుసుకుంది సుశీలమ్మ!' అనుకుంటూ తనలో తానే సంతృప్తిచెందారు పశుపతిరావుగారు.

ఈ సంఘటన తరవాత చాలా యేళ్లు బతికారు సుందరరావుగారు!

ఆ ఆరిన దీపం తిరిగి వెలగడానికి ఎవరి ప్రయత్నం ఉపయోగించిందో ఆ పరమాత్మకే తెలియాలి! ★